ప్రజాశక్తి
సోమవారం 27 జనవరి 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా



స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, పాల్గొన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్, భువనేశ్వరి

త్రివర్ణ శోభితం

- ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- పరేడ్ గ్రౌండ్స్‌లో పోలీసుల కవాతు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మువ్వన్నెల జెండా రెపరెపలు ప్రతిఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించాయి. ఆయా పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన పోలీసుల కవాతు, శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ, గృహనిర్మాణ శాఖ మంత్రులు అచ్చెన్నాయుడు, పార్ధసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి ద్వారకా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ డీకే బాలాజీ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్వేచ్ఛ స్వాతంత్రాలకు ప్రతీకగా పావురాలను ఎగురవేశారు.

కృష్ణాజిల్లా ప్రదర్శనలో మొదటి స్థానం వచ్చిన శకటం

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కలెక్టర్లు వివరించారు. అనంతరం వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేశారు.

... వార్తలు మెయిన్, లోపలి పేజీల్లో

జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

పారదర్శకంగా భూముల రీ సర్వే

- ఉచితంగానే భూముల సబ్ డివిజన్
- కృష్ణాజిల్లా సర్వే భూ రికార్డుల శాఖ అధికారి జోషీలా

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా భూముల రీ సర్వే జరుగుతోందని కృష్ణాజిల్లా సర్వే భూ రికార్డుల అధికారి ఎం.జోషీలా తెలిపారు. ఎపి రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని 22 గ్రామాల్లో రీ సర్వే చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే ఉచితంగా భూముల సబ్ డివిజన్‌కు, ఆర్‌వోఆర్‌లో పేర్ల సవరణలు (మ్యూటేషన్)కు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దీన్ని ప్రజలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ నెల 20వ తేదీన ప్రారంభమైన భూముల రీ సర్వే మార్చి ఐదో తేదీ నాటికి పూర్తి చేస్తామని అన్నారు. భూముల రీ సర్వే వివరాలను ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో జోషీలా వివరించారు.

ప్రశ్న: భూముల రీ సర్వేకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: ఎపి రీ సర్వే ప్రాజెక్టులో జిల్లాలో 22 మండలాల్లోని 22 గ్రామాలను ఎంపిక చేశాం. ఈ గ్రామాల్లో 28,691.42 ఎకరాల భూమిని రీ సర్వే చేయాలి. ఈ నెల 20వ తేదీన ప్రారంభించిన రీ సర్వేను మార్చి 5వ తేదీకి పూర్తి చేయాలి. దీనికి అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించాం. రీ సర్వేకు 90 బృందాలను ఏర్పాటు చేశాం. ప్రతి బృందంలోనూ ఒక విఆర్‌వో, ఇద్దరు గ్రామ సర్వేయర్లు ఉన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తయింది. ఆర్థోరెక్టిఫై ఇమేజ్‌ల ఆధారంగా ఆయా (మిగతా 2లో)

మ్యాంగో మార్కెట్ కార్మికుల విజయం

పాత పద్ధతిలోనే రెండు కూలీలు ఇచ్చేందుకు అసోసియేషన్ అంగీకారం

ప్రజాశక్తి-విజయవాడ

మ్యాంగో మార్కెట్ కార్మికులు పోరాడి విజయం సాధించారు. ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు), ముఠా కార్మిక సంఘం నేతలతో ఆదివారం జరిపిన చర్చల్లో పాత పద్ధతిలోనే రెండు కూలీలు కార్మికులకు ఇచ్చే విధంగా మార్కెట్ అసోసియేషన్ కార్యవర్గం అంగీకరించింది. బండిలో నుంచి బండికి సరుకు వేసినా, ఇదే బండిని వేరే పార్టీకి పంపినా కార్మికులకు రెండు కూలీలు ఇస్తామని అసోసియేషన్ నేతలు ఒప్పుకున్నారు. పాత పద్ధతిలో కాకుండా ఒక కూలి మాత్రమే ఇస్తామన్న వ్యాపారుల వైఖరికి నిరసనగా సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి మద్దతుతో ముఠా వర్కర్స్ యూనియన్, ముఠా కార్మిక సంఘం నేతృత్వంలో శుక్రవారం, శనివారం వందలాది మంది కార్మికులు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. ఆదివారం సాయంత్రంలోపు రెండు కూలీలు ఇచ్చే అంశాన్ని అసోసియేషన్ స్పష్టం చేయకుంటే సోమవారం నుంచి పని బంద్ చేసి, సమ్మెలోకి వెళ్తామని కార్మికులు అల్టిమేటం జారీ చేశారు. ఈ క్రమంలో కార్మికుల ఐక్యతతో మార్కెట్ అసోసియేషన్ దిగిరాక తప్పలేదు. అసోసియేషన్ సెక్రటరీ నార్నె చిరంజీవి షాపులో కార్మిక సంఘాల నేతలు, అసోసియేషన్ నేతల మధ్య (మిగతా 2లో)

కెవిపిఎస్ నేతల గృహ నిర్బంధం, అరెస్టు

- స్మృతివనం వద్దకు వెళ్లనీయకుండా అడ్డగింత
- మాచవరం పిఎస్‌లో నేతలకు బాబూరావు పరామర్శ

ప్రజాశక్తి-విజయవాడ: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడ ఎంజి రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం వద్ద 'రాజ్యాంగ పీఠిక' చదివే కార్యక్రమాన్ని నిర్వహించాలని కెవిపిఎస్, దళిత, గిరిజన, ఇతర ప్రజాసంఘాలు నిర్ణయించాయి. ఈ కార్యక్రమం చేయడానికి వీల్లేదని శనివారం రాత్రి నుంచే కెవిపిఎస్, ఇతర దళిత సంఘాల నేతల ఇళ్ల వద్దకు పోలీసులు చేరుకుని గృహ నిర్బంధం చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజ్, రాష్ట్ర సహాయ (మిగతా 2లో)

కెవిపిఎస్ నేతలతో మాట్లాడుతున్న బాబూరావు, రామన్న తదితరులు

మొదటిపేజీ తరువాయి

పారదర్శకంగా భూముల రీ సర్వే

గ్రామాలు, గ్రామాల్లోని ప్రభుత్వ భూముల హద్దులను నిర్ధారించాం.

ప్రశ్న: రీ సర్వేలో ఆయా గ్రామాల ప్రజలను, రైతులను భాగస్వాములు చేస్తున్నారా?

జవాబు: రీ సర్వేలో ప్రజలను, రైతులను భాగస్వాములు చేస్తున్నాం. ప్రతి ఒక్క రైతుకు ఫోన్ చేసి సమాచారం ఇస్తున్నాం. వాట్సాప్‌లో సందేశాలకు పంపుతున్నాం. ఆయా గ్రామాల్లో దేవాలయాల మైక్‌లు, టాంటాంల ద్వారా ప్రచారం చేస్తున్నాం. పొలాన్ని సర్వే చేయించుకోవడానికి రైతులకు షెడ్యూల్ ఇస్తున్నాం. వారి భాగస్వామ్యంతోనే గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాల్యుడిటీ నిర్వహిస్తున్నాం. భూ కమతాల విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు సరి చేస్తున్నాం.

ప్రశ్న: ఎపి రీ సర్వే ప్రాజెక్టులో రైతులకు ఎటువంటి సేవలు అందిస్తున్నారు.

జవాబు: గతంలో భూముల సబ్ డివిజన్‌కు రూ.550 చెల్లించాలి. ఈ ప్రాజెక్టులో ఉచితంగానే రైతులకు సబ్ డివిజన్ చేసుకొనే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. భూ రికార్డుల్లో మ్యూటేషన్ (పేర్ల సవరణ), మృతి చెందిన భూమి హక్కుదారుని వారసుల పేర్లను, సాదాబైనామాలను భూ రికార్డుల్లో నమోదు చేసుకునే అవకాశం ఉంది.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది?

జవాబు: జిల్లాలో మొత్తం 502 రెవెన్యూ గ్రామాల్లో 8,83,940. 2 ఎకరాల భూపములను రీ సర్వే చేయాలి. గతంలో 290 గ్రామాల్లోని 2,94,355.5211 ఎకరాల విస్తీర్ణంలో భూముల రీ సర్వే పూర్తయింది. ఎపి రీ సర్వే ప్రాజెక్టులో మరో 22 గ్రామాల్లో సర్వే జరుగుతోంది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు జిల్లాలో ముందుకు తీసుకెళతాం.

కెవిపిఎస్ నేతల గృహ నిర్బంధం, అరెస్టు

కార్యదర్శి జి.క్రాంతికుమార్‌లను ఆదివారం ఉదయం 8.30 గంటల సమయంలో బలవంతంగా అరెస్ట్ చేసి మాచవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టాస్క్‌ఫోర్స్ సిఐ నాగశ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసు బృందం మాచవరం డౌన్‌లోని యారం వారి వీధిలో నివాసముంటున్న జి నటరాజ్, మొగల్రాజపురం సిఎస్ఐ స్కూల్ సమీపంలో నివాసముంటున్న జి క్రాంతికుమార్ ఇళ్ల వద్దకు చేరుకుని అరెస్ట్ చేశారు. రాజ్యాంగ పీఠిక అధ్యయనం చేయడానికి వీలు లేదని, బందర్ రోడ్డు వివిఐపిలు తిరిగే ప్రాంతం అని, అవసరమయితే వేరే ప్రాంతాన్ని కేటాయిస్తామని కెవిపిఎస్ నేతలకు చెప్పిన పోలీసులు ఎటువంటి ప్రత్యమ్నాయం చూపించకుండానే ఏకంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోనీయకుండానే అరెస్ట్‌లు చేశారు. అయితే కెవిపిఎస్ నేతలు రాజ్యాంగ పీఠికను పోలీస్‌స్టేషన్‌లోనే చదివి, ప్రతిజ్ఞ చేశారు. నగరంలో రిపబ్లిక్ వేడుకలు పూర్తి అయిన తరువాత మధ్యాహ్నం 12 గంటల సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఇతర నేతల జోక్యంతో కెవిపిఎస్ నేతలను విడుదల చేశారు.

అక్రమ అరెస్టులు గర్హనీయం : బాబూరావు

మాచవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించిన నాయకులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ తదితర నాయకులు పరామర్శించి, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక పఠనం చేయడానికి కూడా అనుమతులు తీసుకోవాలా?అనుమతి ఇవ్వరా? ఇది ఎక్కడి నిబంధనలు? 75 ఏళ్ళు పూర్తయ్యి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం గురించి మాట్లాడుతున్న రోజుల్లో విజయవాడ నడిబొడ్డున దళిత కెవిపియస్ నేతలను అరెస్టు చేయడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంలో స్వేచ్ఛ లేదు, నిర్బంధం పెరిగిపోయింది, అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా స్వేచ్ఛే అని కూటమి ప్రభుత్వం చెప్పిందని, నేడు అక్రమ అరెస్ట్‌లు చేస్తూ నిర్బంధాలు ప్రయోగిస్తూ, వారు కూడా అదే బాటలో పయనిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, పి.రమేష్ చంద్ర, స్థానిక నాయకులు దావులూరి శ్రీను, పర్సా కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

పాత్రికేయుల స్థలం సమస్యకు తక్షణ పరిష్కారం

- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- శాసనసభ సమావేశాల్లోనూ లేవనెత్తుతా
- ఆక్రమణల తొలగింపునకు చర్యలు
- ప్రభుత్వ విప్ యార్లగడ్డ భరోసా

ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం మహాజన సభలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

విజయవాడరూరల్: పాత్రికేయుల సహకార గృహ నిర్మాణ సంఘానికి ప్రభుత్వం స్థలం కేటాయించి 17 ఏళ్ల గడుస్తున్నా వారి సొంతింటి కల నేటికీ సాకారం కాకపోవడం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమైన పాత్రికేయ సమాజానికే ఇలాంటి ఆవేదనకర పరిస్థితి ఎదురైతే, సామాన్యుల గతి ఏమిటని ప్రశ్నించారు. 'ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్టుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం' మహాజన సభ 26న ఆదివారం ఉదయం నున్న గ్రామంలోని జర్నలిస్టుల కాలనీ స్థలంలో జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ ప్రసంగిస్తూ ఈ దీర్ఘకాల సమస్య పరిష్కారానికి తాను బాధ్యతగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ స్థలంలో వెలసిన ఆక్రమణలను తక్షణం తొలగింపజేస్తామన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఉదార స్వభావంతో ఉంటారని చెబుతూ, అంతా కలిసి ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళదామన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలు పరిష్కరించడం తన కర్తవ్యమని, ప్రజల్లో భాగమైన పాత్రికేయుల సమస్యలు పరిష్కరించలేకపోవడం ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదమని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే పాత్రికేయులైనా, ఎలాంటి రాజకీయ అభిప్రాయాలతో వున్నా వాటన్నిటికీ అతీతంగా తమ సమస్యపై ఉమ్మడిగా కలిసి పోరాడాలని సూచించారు. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ విజయాన్ని వెంకట్రావు ఉటంకించారు.

నాలుగో స్తంభాన్ని నిలబెడదాం!

వ్యవస్థకు జర్నలిజం నాలుగో స్తంభమని చెప్పే ప్రభుత్వాలు పాత్రికేయుల సమస్యలపై మాత్రం సకారాత్మకంగా స్పందించడం లేదని ప్రభుత్వ విప్ యార్లగడ్డ నిర్మొహమాటంగా చెప్పారు. ప్రభుత్వమూ – ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజాసమస్యల్ని నిరంతరం పాలకుల దృష్టికి తీసుకొచ్చే పాత్రికేయులు నేటికీ కనీస వేతనాలకు నోచుకోకపోవడం, హక్కుల సాధనకు వారే రోడ్డెక్కాల్సి రావడం కూడా బాధాకరమన్నారు. భారీ కుంభకోణాలను వెలికితీసి ప్రజల దష్టికి తెస్తూ, పాలకుల కళ్లు తెరిపించే పాత్రికేయులు తమ చిన్నపాటి సమస్యల్ని కూడా పరిష్కరించుకోలేకపోవడం బాధ కలిగిస్తోందన్నారు. 17 ఏళ్ల క్రితం వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వ హయాంలో స్థలం సాధించుకోవడం, గత రెండు ప్రభుత్వాల హయాంలోనూ సొసైటీకి స్థలం స్వాధీనపర్చకపోవడంపై తాను వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ 17 ఏళ్ల కాలంలో సొసైటీ సభ్యులైన పది మందికి పైగా పాత్రికేయ మిత్రులు వివిధ కారణాల వల్ల మృతిచెందడం విషాదకరమన్నారు. పాత్రికేయుల సహకార సంఘానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించడంపై యార్లగడ్డ వెంకట్రావు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. విజయవాడ రూరల్ మండల తహశీల్దార్‌ను స్థలం వద్దకు పిలిపించి, వారం రోజుల్లోగా అక్రమ ఆక్రమణలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుల గృహ నిర్మాణ సహకార సంఘం అధ్యక్షుడు చిగురుపాటి సతీష్ బాబు, సిఈఓ ఎస్.వెంకట్రావు, ప్రముఖ సహకారవాది దాసరి కేశవులు, సొసైటీ డైరెక్టర్లు యడవల్లి శ్రీనివాసరావు, దుర్గరాజు స్వాతి, జిబిఎల్ శ్రీనివాస్, బత్తుల రాయప్ప, చిన్నం కోటేశ్వరరావు, ఎబిఎన్ ప్రసాద్, అక్బర్ పాషా, పెద్దసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 15వ అదనపు జిల్లా కోర్టు
నూజివీడు
సి.ఎమ్.ఎ. నెం. 8/2019

Between:
1: ముదగంటి నాగరాజు
2: అంబళ్ళ సింహాచలం
3: అంబళ్ళ నాగరాజు ...అప్పిలెంట్స్

మరియు

కొసరాజు నెహ్రూ వగైరాలు ...రెస్పాండెంట్స్

1.R2: కొసరాజు భావన, భర్త: నెహ్రూ, వయస్సు 38సం॥, నివాసం: బస్టాండ్ ఎదురుగా, బాపులపాడు, కృష్ణాజిల్లా.
2.R5: కొసరాజు వంశీ చౌదరి, తండ్రి: నెహ్రూ, వయస్సు 42సం॥, నివాసం: డోర్ నెం. 15-72, ఎర్రమంజిల్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్.
2.R6: కొసరాజు శిరీష, భర్త: నెహ్రూ, వయస్సు 75సం॥, నివాసం: డోర్ నెం. 15-72, ఎర్రమంజిల్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్.

పై నెంబరు అప్పీలు లో 2వ, 5వ మరియు 6వ రెస్పాండెంట్‌లు అయిన మీకు అనేక పర్యాయములు నోటీసులు అందజేయు నిమిత్తం పంపిననూ మీరు నోటీసులు తీసుకొని వుండనందున పై అప్పీలు లో కోర్టుకు హాజరు అగుటకు వాయిదా **ది. 30-01-2025వ తేదీకి వేసియున్నారు.** కావున **ది. 30-01-2025 తేదీన** మీరు వ్యక్తిగతముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు అప్పీలు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// By orders //

సయ్యద్ ఫరూక్
న్యాయవాది
నూజివీడు

నూజివీడు
ది. 25-01-2025

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ మామిడి వెంకటమోహన్‌రావు 52వ వర్ధంతిని పురస్కరించుకొని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలలో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్స్ మామిడి శీతారామారావు, డాక్టర్ రత్న మోహన్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు పాల్గొన్నారు.

Nippon india Mutual Fund
Wealth sets you free

Mutual Fund Investor Awareness Program

To increase awareness about Mutual Funds, we conduct **Investor Awareness Programmes (IAPs)** across the country.
Schedule of upcoming IAP is as mentioned below:

Date	Time	Location
28th Jan, 2025	6:00 PM onwards	Vijayawada

Venue: Hotel Centre Side, Governorpeta, Vijayawada-520002.
Name: Dinesh Reddy | **Mob. No.:** 9346203358
Nippon Life India Asset Management Limited | CIN : L65910MH1995PLC220793

Good gets *better*

Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

మ్యాంగో మార్కెట్ కార్మికుల విజయం

జరిగిన చర్చల్లో ఒక అంగీకారానికి వచ్చారు. మార్కెట్‌లో అనాధిగా వస్తున్న పాత పద్ధతిలోనే కార్మికులకు రెండు కూలీలు ఇవ్వడానికి అసోసియేషన్ అంగీకరించారు. దీంతో కార్మికులు యధావిధిగా వారి ముఠా పనుల్లో నిమగ్నమయ్యారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మౌలాలి, నార్నె చిరంజీవి, ఉపాధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ రాయపరెడ్డి, విజయవాడ ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, మార్కెట్ అధ్యక్షులు పెద్ది అన్నారావు, ముఠా కార్మిక సంఘం (ఎఐటియుసి) నాయకులు బోను శ్రీరాములు, నాగిరెడ్డి తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. కార్మికుల ఐక్యత వల్లే ఈ విజయం సాధ్యమైందని, మార్కెట్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో ఇదే ఐక్యతతో కార్మికులు ఉండాలని కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - చౌటపల్లి
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 1/2025 **తేది: 25.01.2025**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, చౌటపల్లి గ్రామ పంచాయతీ వారు 2025-2026 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్దతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 04-02-2025 తేది ఉదయం 11 గంటలకు పంచాయతి కార్యాలయమునందు పంచాయతీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 12-30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 2 వ్యక్తులు	రూ. 1000/-లు
2.	వీధి దీపముల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	పారిశుద్ధ్య నిర్వహణ - 4 వ్యక్తులు	రూ. 1000/-లు
4.	ఆఫీసు నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్:- గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం॥ వెలగలేటి రమ్య
సర్పంచ్,
గ్రామ పంచాయతీ, చౌటపల్లి

సం॥ వి.హరికృష్ణ
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, చౌటపల్లి

రైతుల సమస్యలు పరిష్కరించాలని బైక్ ర్యాలీ

ఉయ్యూరులో...

బంటుమిల్లిలో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధాన్యం మద్దతు ధర చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పనికి ఆహార పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చొప్పున ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఉయ్యూరు ప్రధాన రహదారులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రంగారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ దిశగా పండించే రైతు భూములను కార్పొరేట్ సంస్థలకు ధారావత్నం చేస్తున్నాయని వాటిని నిలువరించేందుకు ఏపీ కౌంటర్ రైతు సంఘం రైతు ఉద్యమాలకు సంఘీభావంగా రైతులను చైతన్యవంతులుగా చేసేందుకు సంఘం పాటుపడుతుందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు ముందుందని ఆయన విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రవేటీకరణ దిశగా పాములు కలుగుతుందని ఈ మధ్యనే కంటి తుడుపు చర్యగా నిధులు కేటాయించినట్లుగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు అనుకూలంగా మలుచుకునేందుకు కొత్త ప్రయోగం చేపట్టిందని ఆయన అన్నారు. నిజంగా కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండస్ట్రియల్ లిమిటెడ్‌లో విలీనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.శివ నాగేంద్రం, తాడంకి నరేష్, శ్రీహరి, శంకర్, బి రాజేష్, సి. సాంబశివరావు, ప్రేమ్, గోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి మండలంలోకార్మిక కర్షిక ట్రాక్టర్ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుంచిఎమ్మార్వో ఆఫీస్ వరకు కొనసాగింది. కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, బంటిమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు, లంకదాసుల అజయ్ ఘోష్, సిఐటియు నాయకులు మాజేటి శివశ్రీనివాసరావు, సుజ్ఞానం జనార్దన్ రెడ్డి , మలిశెట్టి శివరామకష్ణ, పట్టుపు ఏసుబాబు, సోదా బత్తుల నాగ సూరిబాబు, గౌరిశెట్టి నారాయణ పాల్గొన్నారు

దగ్ధమైన దుకాణం పరిశీలిస్తున్న ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్

విద్యుదాఘాతంతో దుకాణం దగ్ధం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం జానకిరాంపురంలో విద్యుదాఘాతంతో శనివారం రాత్రి 12 గంటల సమయంలో చిల్లర కొట్టు మొత్తం కాలిపోయింది. విషయం తెలిసిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానిక వెళ్లి వివరాలు అడిగి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సుమారు 3 లక్షల రూపాయలు సరుకు కాలిపోయిందని బాధితులు రాజా రమేష్ తెలిపారు.

తుమ్మల నారాయణ మృతికి నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం కొడాలి గ్రామం లో సీపీఎం ఉద్యమ నాయకులు తుమ్మల నారాయణ (92) శనివారం మృతిచెందారు. చనిపోయిన వార్త తెలియగానే సీపీఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్ర రావు, తుమ్మల చంద్రమోళి, ఆదిలక్ష్మి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మండవ రత్నగిరిరావు, దోనీపూడి ప్రసాద్ తదితరులు నారాయణ బౌతిక కాయానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కొడాలి గ్రామంలో నారాయణ కుటుంబం సీపీఎంకి అన్ని విధాలా కేంద్రం గా ఉండేదని చెపుతూ జోహార్లు అర్పించారు.

మెరిట్ విద్యార్థులకు నగదు అవార్డులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని వికేఆర్ కళాశాలలో ఆదివారం జరిగిన అవార్డుల కార్యక్రమంలో మెరిట్ విద్యార్థులకు నగదు అవార్డులను బహుకరించారు. కళాశాల కరస్పాం డెంట్ రత్న ప్రసాద్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు చేతుల మీదుగా 45 వేల రూపాయలు నగదు బహుమతులుగా మెరిట్ విద్యార్థులకు అందజేశారు. కళాశాల యాజ మాన్యం, దాతల సహకారంతో జరిగింది. రత్న ప్రసాదను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సత్కరించారు.

243 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో పేదలకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేశారు. ఆదివారం జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన 254 మందికి గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో మచిలీపట్నం నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్య బందంచే నేత్ర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళజోళకు సిఫారసు చేశారు.

30వ డివిజన్లో ఆటలు పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ

గణతంత్ర దినోత్సవ సందర్భంగా 30 వ డివిజన్ రామకృష్ణాపురంలో డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, పిఎన్ఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ఆటల పోటీలు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. మ్యూజికల్ చైర్స్,ముగ్గులు పోటీలు, లెమన్ స్పూన్ ,స్కిప్పింగ్, బాస్కెట్ లో బాల్ తదితర పోటీలు జరిగాయి. ఆటల పోటీల్లో పెద్ద ఎత్తున యువతీ-యువకులు, చిన్నారులు పాల్గొన్నారు. డివిజన్‌లోని ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు. అనంతరం పోటీల్లోని విజేతలకు పౌరసంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, సిఐటియు నాయకులు భూపతి రమణరావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ... ఎంతో వ్యయప్రయాసాలకోర్చి ఆటలు-ముగ్గులు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేసిన నిర్వాహుకులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటలు పోటీల నిర్వహుకులు, కన్వీనర్ వెంకటేశ్వరరావు, స్థానికులు శ్రీ లక్ష్మి , లక్ష్మీ దుర్గ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 108 వాహనాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లాలోని 108 వాహనాల్లో ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తామని జిల్లా మేనేజర్ హరీష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.108 వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈ ఎం టి), పైలెట్ (డ్రైవర్) పోస్టులకు అర్హులైన వారికి ఈ నెల 27వ తేదిన ఇంటర్వ్యూ జరుగుతుందని పేర్కొన్నారు. జీఎన్ఎం, బిఎస్సి నర్సింగ్, బయో టెక్నాలజీ, బిఎస్సి లైఫ్ సైన్సెస్, బీ-ఫార్మసీ, బిఎస్సి యం ఎల్ టి తదితర కోర్సులు చేసిన వారు ఈ ఎం టి పోస్టుకు అర్హులని, అలాగే 10వ తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్స్, 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు, ఇంగ్లీష్ చదవడం, రాయడం తెలిసిన వారు పైలట్ పోస్టుకు అర్హులని తెలియజేశారు. అర్హులైన వారు మచిలీపట్నం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రక్కన ఉన్న నోబుల్ కాలేజ్ నందు ఇంటర్వ్యూకి ఒరిజినల్ సర్టిఫికెట్లు, బయోడేటా మరియు సర్టిఫికెట్లు జీరాక్స్ కాపీతో హాజరుకా వాలన్నారు. వివరాలకు 7901240703, 8919197050, 7093123579 సంప్రదించాలని పేర్కొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : సచివాలయం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో నూతనంగా ఎన్నికైన సభ్యుల ఆధ్వర్యంలో 2025 క్యాలండర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఎంప్లాయీస్ వేల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలండర్ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజు, వైస్ ప్రసిడెంట్ కొడాలి సునీత, కార్యదర్శి శంకరరావు, ట్రజరీ రవికుమార్, జాయింట్ సెక్రటరీ నాగరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డు ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఏపీ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్రాపుపోలి నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఏపీ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల విస్తతస్థాయి సమావేశం కనగాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు పది లక్షల రూపాయల ప్రమాద భీమా పోస్టల్ ద్వారా చెల్లించే రుసుము కార్మికుల నుండి వసూలు చేయటం నిబంధన విరుద్ధంగా ఉందని అన్నారు.కార్మికుల వద్ద వసూలు చేసి ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును వెంటనే కార్మికులకి జమ చేయాలని, అలాగే రానున్న రోజుల్లో టెండరు విధానంపై స్పష్టంగా ప్రభుత్వం ఒక ప్రకటన ఇవ్వాలని టెండర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను ఏకవాక్య తీర్మానంతో కొనసాగింపు చేయాలని సమావేశంలో తీర్మానించామన్నారు ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా, సిహెచ్ వెంకటేశ్వరరావు ,లక్ష్మీపురం శ్రీనివాసరావు, మోతుకూరి పరంధామయ్య ,కె.రాజేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోలీనాయుడు

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : జనరల్ నాలెడ్జ్ కి ప్రభుత్వ ఉద్యోగ సాధనకు క్విజ్ తోడ్పడుతుందని అవనిగడ్డ ప్రగతి విద్యాసంస్థల అధినేత పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని పెద్ద ఆవుటపల్లి శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ లో జరిగిన నియోజకవర్గస్థాయి క్విజ్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేయడానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్ణచంద్రరావు మాట్లాడారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపయుక్తమైన క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో గల 21 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.వీరిలో గన్నవరం స్రవంతి హైస్కూలు విద్యార్థులకు మొదటి స్థానం, వీరవల్లి విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులకు రెండవ స్థానం, హనుమాన్ జంక్షన్ గీతాంజలి హైస్కూల్ విద్యార్థులకు మూడవ స్థానం దక్కింది. విజేతలకు గన్నవరం శ్రీ మల్లిఖార్జున విద్యాసంస్థలు అధినేత ఎన్ సి హెచ్ వి రాయుడు, గన్నవరం స్రవంతి హైస్కూలు ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ, జంక్షన్ గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ విడిఎస్ ప్రసాద్‌లు బహుమతులు అందజేశారు.

జిల్లా స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గూడూరు : అనంతపురం జిల్లాలో జరుగు సబ్ జూనియర్స్ జిల్లా హాకీ పోటీలకు కష్ణా జిల్లా గూడూరు మండలం గూడూరు జడ్పీహెచ్ఎస్ నుండి మాదాసు యజ్ఞశ్రీ, రాసంశెట్టి లాలిత్య, పురమ లిల్లీ గ్రేస్, ఇంద్రజ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు పీడీలు మత్తి అరుణ, సిహెచ్ రాజేష్ ప్రధానోపాధ్యాయురాలు ది పుష్పలత విద్యార్థులకు శుభాభినందనలు తెలియ జేశారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల్లో, కార్యాలయాల్లో పలు ప్రాంతాల్లో ఈ వేడుకలు నిర్వహించి ప్రముఖులు, ముఖ్యులు జాతీయ జెండా ఎగుర వేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి - విజయవాడ : ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, డా . బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు మేయర్‌తో పాటు ఇన్‌చార్జి కమిషనర్, పలువురు కార్పొరేటర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ నగర పాలక సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సిసి, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాల విద్యార్థుల గౌరవ వందనాన్ని నగర మేయర్, ఇన్చార్జ్ కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారుల ఐక్యతతో నగరాభివద్ధి సాధ్యమని అన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యంగా జీవించడానికి ప్రజలకు కల్పించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజ, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, ఉమ్మడి వెంకటేశ్వరరావు, జాస్తి సాంబశివరావు, షాహినా సుల్తానా, చెన్నగిరి రామ్మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ పతాక ఆవిష్కరణ చేశారు. రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన దేశ భక్తి గీతాల పోటీలలో విజేతలకు సంపత్ కుమార్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఏపిసిఆర్డిఏ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అడిషనల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారు జెండా ఆవిష్కరించారు. దేశ రాజ్యాంగం ప్రతిఒక్కరికీ మార్గదర్శకమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సత్యనారాయణపురం గాయత్రీ కళ్యాణ మండపం వద్ద ఆయన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. **నందిగామ :** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్‌డిఓ కె.బాలకృష్ణ, సబ్ జైలులో సూపరింటెండెంట్ చదల సీతారామారావు, నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు యర్రంరెడ్డి బాబూరావు జెండా ఆవిష్కరించారు. **విస్సన్నపేట :** పంచాయతీ కార్యాలయంలో ఈవో ఇంచార్జ్ యూ ఓ పి ఆర్ డి హరికృష్ణ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఏవో ప్రసాద్, తహశీల్దార్ కార్యాలయంలో డిటి హేమా ప్రసాద్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. నరసాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్థల దాత సీనియర్ టిడిపి నాయకులు ఆర్ బి ఎస్ జాతీయ అద్యక్షులు గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య)కార్యాలయ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు. **వీరులపాడు :** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎండిఓ అరుంధతి దేవి, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి షేక్ మిర్జావలి, మండల ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ మాతంగి పుల్లారావు పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. పొన్నవరంలోని ఏకత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడప నాగ సూర్యవతి, పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమర్నేని సింధూర జండా వందనం చేశారు. **వత్సవాయి :** లింగాలలోని గ్రామ సచివాలయంలో సర్పంచ్ చల్ల విజయ కుమారి నిర్వహించారు. వత్సవాయి గ్రామంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో జెండా వందనంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు ముఖ్యఅతిథిగా పాల్గొని 260మంది విద్యార్థులకు బిస్కెట్లు,చాక్లెట్లు, బహుమతులు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి నంబూరి రాంబాబు, వత్సవాయి తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ ప్రభుకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పి.ఉమా మహేశ్వరరావు, మండల విద్యాశాఖ కార్యాలయ వద్ద ఎల్ నాగరాజు నాయక్, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏఈ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు. **తిరువూరు :** ఆర్డీవో మాధవి తన డివిజన్ కార్యాలయంలో, సబ్ రిజిస్టర్ కార్యాల యంలో రిజిస్టర్ జగన్, నగర పంచాయతీ కార్యాలయంలో కమీషనర్ లోవరాజు, ప్రభుత్వ ఆసు పత్రిలో డాక్టర్ గార్గేయ, ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయంలో మేనేజర్ ఎం రమేష్, గ్రంథాలయంలో అధికారి పద్మావతి, జాతీయ పతా కాలను ఎగరవేశారు. **ఎ.కొండూరు :** ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద రీ సర్వే డిటి షేక్ నాగుల్ మీరా, ఎంపీడీవో కార్యాలయం వద్ద, ఎంపీడీవో చిన్నరాట్నాలు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై చల్లా కృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, డాక్టర్ దివ్య, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం సాంబశివరావు, వ్యవసాయ కార్యాలయం వద్ద, ఏవో షేక్ టిప్పు సుల్తాన్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం వద్ద, ఏ పీ ఓ రామారావు, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసి, స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు. **జగ్గయ్యపేట:** కెసిపి, రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలు, చిల్లకల్లు పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం, పట్టణంలోని సీఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్టర్, ట్రెజరీ కార్యాలయం, మున్సిపాలిటీ, బస్టాండ్, శాంతినగర్ లోని 150 అడుగుల జాతీయ జెండాను స్థానిక ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆవిష్కరించారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ, పుట్లమ్మ గట్టు, అడవి క్వారీ స్కూల్స్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి, ఆశా మరియు వెలుగు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రములో చీఫ్ ఇంజినీర్ టి. నాగరాజు జాతీయ జెండా ను ఎగుర వేశారు . ప్రత్యేక రక్షణ దళ విభాగం, ఎపి జెన్ కో రక్షణ దళ విభాగము కవాత్ వందనం స్వీకరించారు. చీఫ్ ఇంజినీర్ టి. నాగరాజు మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన డివిజన్ లకు బెస్ట్ టీమ్ అవార్డులు, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డా.యన్.టి.టి.పి.యస్. ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. తదుపరి డి.ఏ.వి.విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన నిర్వహించారు. పర్యవేక్షక, పరిపాలనా విభాగం ఇంజినీర్లు, ఫ్యాక్టరీ మేనేజర్ శేషాద్రి శేఖర్, అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు. ఎల్ ఐ సి శాటిలైట్ ఆఫీస్ లో,బ్రాంచి మేనేజర్ డి బాలాజి నాయక్, జెండా ఎగుర వేశారు. **కంచికచర్ల :** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ లక్ష్మీ కుమారి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.జాహ్నవి, పోలీస్ స్టేషన్ ఎదుట, సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్సై బి.రాజు, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సిఐ అఫ్ర జున్నీసా, పంచాయితీ కారూయాలయం వద్ద కార్యదర్శి వి.బ్రహ్మం, గ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి అల్లూరి రామచంద్రుడు జాతీయ జెండా ఎగురవేశారు.

విజయవాడలోని విఎంసి కార్యాలయంలో వేడుకలు

కంచికచర్లలో

నందిగామలో...

రక్త దానం చేసేందుకు ముందుకు రావాలి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కంపెనియన్ షిప్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని తూర్పు ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. లబ్బీపేటలోని మజీద్ ఏ లభాబీన్ ప్రాంగణంలో కంపెనియన్ షిప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గద్దె ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తల సేమియా వ్యాధి బారిన పడిన వారికి రక్తం ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం మాజీ కలెక్టర్ ఇంతియాజ్ మాట్లాడుతూ తన జీవిత కాలంలో ఇప్పటివరకు సుమారు 50 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. సంస్థ ఫౌండర్స్ షబ్బీర్, సిరాజ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున, జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుమారు వెయ్యి మ ంది యువకులు ఆదివారం రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ డైరెక్టర్ ఇబ్రహీం పాల్గొన్నారు.

డేవిడ్ జాన్సన్‌కు బెస్ట్ పెర్‌ఫార్మెన్స్ అవార్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా 149వ సచివాల యం సంక్షేమ కార్యదర్శి డేవిడ్ జాన్సన్‌కు అవార్డు లభించింది. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వ ర్యంలో నిర్వహించిన నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమంలో డేవిడ్ జాన్సన్ బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. ఆరేళ్ళ క్రితం సచివాలయం సంక్షేమ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన డేవిడ్ జాన్సన్ అప్పటినుంచి నేటి వరకూ విధినిర్వహణలో ఏనాడూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించలేదని అధికారులు గ్రహించారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బూత్ లెవెల్ ఆఫీసర్‌గా హోమ్ ఓటింగ్, ఇవిఎం డిస్ట్రిబ్యూషన్, ఓట్ల లెక్కింపు, తదితర అంశాలపై తనకు అప్పగించిన బాధ్యతలు సంపూర్ణ అవగాహనతో నిర్వహించారు. నగరంలో సుమారు 500 పోలింగ్ బూత్‌లలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 250 బూత్‌ల్లో పనిచేశారు.

బాధితుడికి సాయం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ప్రమాదంలో కాలు విరిగిన వ్యక్తికి కృత్రిమ కాలు ఏర్పాటుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆయన సతీమణి రోజారాణి లు సాయం అందజేశారు. రామచంద్ర పురం పంచాయతీ పరిధిలోని కోమటికుంట గ్రామానికి చెందిన కోటా రామకృష్ణకు రోడ్డు ప్రమాదంలో కుడికాలు కోల్పోయాడు. దీంతో ఆ కుటుంబం కుటుంబ పోషణ కష్టంగా మారింది. వైద్యుల సలహా మేరకు కత్రిమ కాలు ఏర్పాటు చేసుకోవలసి ఉండగా గడ్డి కృష్ణారెడ్డి దంపతులు ఆదివారం కోమటికుంటలోని రామకృష్ణ నివాసానికి వెళ్లి తమ వంతుగా రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు.

జాతీయ జెండా స్థూపం వెలవెల

ప్రజాశక్తి - నందిగామ : 76వ రిపబ్లిక్ డే సందర్భంగా నందిగామ గాంధీ సెంటర్లో జాతీయ జెండాకు మరోసారి అవమానం జరిగింది. గణతంత్ర దినోత్సవ రోజు నందిగామ గాంధీ సెంటర్‌లోని జాతీయ జెండా స్థూపం వెలవెల పోతుంది. గత ఆగస్టు 15న కూడా ఇదే పరిస్థితి నెలకొంది. పాలకులు అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈ దుర్ఘటన. అధికారులు మనసు మార్చుకొని జాతీయ జెండా స్థూపానికి పూర్వ వైభవం తేవాలని ప్రజలు కోరుతున్నారు.

కళారూపాలకు ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ప్రజానాట్యమండలి ద్వారా రూపొందుతున్న కళలలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రజానాట్యమండలి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రంగారెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి ప్రథమ మహాసభ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి పంబి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం చీమలపాడులో జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ కార్మికులు కష్టజీవులు తరపున పిఎన్ఎం కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాకారులు పాటలు డప్పు నత్యాలు కోలాటం లాంటి వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించారు.60 మంది కళాకారులు మహాసభలో పాల్గొన్నారు. మండల ప్రజానాట్యమండలి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా విక్టర్ రాజు పి.వెంకటేశ్వర రావుతో పాటు 15 మందిని నూతన కమిటీలో ఎన్నుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు పి.ఆనందరావు ఎ అమ్మిరెడ్డి ఎ ఉమాదేవి తిరువూరు పిఎన్ఎం నాయకులు పి.తులసీరాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు. కళారూపాల ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేశారు

జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయంతో కృషి

కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కృష్ణాజిల్లా అభివద్ధి అనేది నిరంతర ప్రక్రియ, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లా సమగ్ర అభివద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో శుక్రవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏ ఎస్ పి లతో కలిసి కలెక్టర్ స్వేచ్ఛ స్వాతంత్రాలకు ప్రతీకగా పావురాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న వివిధ అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు కలెక్టర్

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ, పక్కన ఎస్పి గంగాధరరావు, జెసి గీతాంజలి శర్మ

వివరించారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలర్పించి చేసిన కషి త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం లభించిందన్నారు. జిల్లాలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్లో బ్యాంకుల ద్వారా రైతులకు 5863 కోట్ల రూపాయల పంట రుణాలు అందించి నూరు శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. జిల్లాలో పీఎం కిసాన్ పథకం కింద పంట పెట్టుబడిగా 2.24 లక్షల మంది రైతులకు 45 కోట్ల రూపాయలు అందించామన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల వారసులకు 39 మందికి కారుణ్య నియామకాలు చేశామన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. పోలీస్ కవాతుకు ఎం సతీష్ కుమార్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించారు. డిఆర్వో కే చంద్రశేఖర రావు, ఆర్డిఓ కే స్వాతి కార్యక్రమాల నిర్వహణ పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్ ప్రదర్శన

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి స్టాల్స్ ను తిలకించారు. ఈ ప్రదర్శనలో ఉద్యానవన శాఖ ప్రథమ బహుమతి పొందగా, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమం శాఖలు వరుసగా ద్వితీయ, తతీయ బహుమతులు పొందాయి. వారికి జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ప్రదర్శనలో స్టాల్స్ ఏర్పాటు చేసిన మిగిలిన శాఖలకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా వ్యవసాయ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, మహిళాభివద్ధి శిశు సంక్షేమం, అటవీ, మత్స్య, ఉద్యానవన శాఖలు, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్యపు పథకం, ఆంధ్రప్రదేశ్ గహ నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ పట్టణ గహ నిర్మాణ మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థలు (ఏపీ టిడ్కో) తదితర వివరాలతో స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కె స్వాతి, ఆయా శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో ప్రతి పౌరునిలో దేశభక్తి భావాన్ని రగిలించి, దేశ సమగ్రతను పెంపొందించేలా నగర పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను ఆలోచింపజేశాయి. ఈ సాంస్కతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నిర్మల హై స్కూల్ మొదటి బహుమతి పొందగా, సెయింట్ జాన్స్ హై స్కూల్ ద్వితీయ, ఎస్వీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తతీయ బహుమతులను పొందాయి. వారికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

రెండో స్థానం పొందిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం

మూడోస్థానం పొందిన జిల్లా విద్యాశాఖ శకటం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ప్రభుత్వ సంక్షేమ,అభివద్ధి పథకాలపై అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన లో వ్యవసాయ, డిఆర్డిఏ, ఎడ్యుకేషన్ శాఖలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధిం చాయి. స్వర్ణాంధ్ర 2047 ఇతివత్తంతో అత్యాధులకు టెక్నాలజీ అగ్రిగోల్లను రైతు పొలాలలో ఎగరవేస్తూ సుస్థిర వ్యవసాయం పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలుగా పొలం పిలుస్తోంది అంటూ ప్రకతి వ్యవసాయ పద్ధతులు, జీపీపీ పొలంబడి, ప్రకతి వ్యవసాయం, స్కూల్ న్యూట్రి గార్డెన్స్ ప్రధాన అంశాలతో వ్యవసాయ శాఖ శకటం నిలిచింది.

రెండవ స్థానంలో నిలిచిన జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ శకటం

మహిళలను మహారాణులుగా తీర్చిదిద్దే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్రామీణ మహిళా జీవనోపాదుల ప్రగతి రథం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, గుర్రపు డెక్క హస్తకళలు ఎన్పీయూ- బీపీఓ కాల్ సెంటర్, ఓఎన్డిసి (ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్) ప్రధాన అంశాలతో ఏర్పాటుచేసిన జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ శకటం నిలిచింది.

మూడవ స్థానం పొందిన సమగ్ర శిక్ష ,విద్యా శాఖ శకటం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పాఠశాలలో మౌలిక వసతులు, లోకల్ టు గ్లోబల్ వినాదంతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఇతివృత్తంగా సమగ్ర శిక్ష విద్యాశాఖ శకటం రూపొందించారు. వైద్య ఆరోగ్యశాఖ చెందిన మూడో శకటంలో చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్, సంచార చికిత్స కేంద్రాలు, ఎన్టీఆర్ భరోసా, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఇతి వత్తాలతోపాటు, 104 అంబులెన్స్, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ప్రదర్శనలో ఉన్నాయి.

ఉత్తమ అవార్డులు పొందిన అధికారులు

541 మందికి ప్రశంసపత్రాలు అందజేత

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : 76 వ గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల జిల్లా అధికారులకు, ఉద్యోగులకు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ప్రశంస పత్రాలు అందజేశారు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం గ్రామ పార్టీ, తుమ్మలపల్లి పరమేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ వార్ల సౌజన్యంతో ఉచితంగా కళ్లజోడుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి హరికృష్ణ, చలువాది రాజ గురవయ్య, పులి శ్రీనివాసరావు, కొండ నాగేశ్వరరావు, తుమ్మలపల్లి నాగహరి చందన పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

టిడిపి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాదు

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం దావులూరు గ్రామానికి చెందిన వ్యవసాయ మండలి చైర్మన్ చాట్ల విజయబాబుతో పాటు 20 మంది వైసీపీ చెందిన నాయకులు టిడిపి లో చేరారు. స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్,డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్టు, సెంటిని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించి 250 మందికి గుండె, నరాల సబందిత వైద్యులు పరీక్షలుచేసి మందులు అందచేశారు. శివాలయం రోడ్డులో నాగళ్ల రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో ప్రము ఖ గుండె వైద్య నిపుణులు కాగిత కష్ణచంద్, మెదడు, వెన్నుముక శస్త్ర వైద్య నిపుణు లు కాగిత రాకేశ్, న్యూరో ఫిజిషియన్ పి భావన 250 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు, సూచనలు ఆరోగ్య సలహాలు ఇచ్చారు. సెంటిని హాస్పిటల్ వైద్య సిబ్బంది ఈసీజీ, 2డి ఎకో, బీపీ, రక్తపరీక్షలు చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోడె సాంబశివరావు, చంటిబాబు, ఎస్ తిరుమలరావు, నెల్లి రాంబాబు, పొగిరి రాము, మాదాసి రాజు, కోటిరెడ్డి, వెంకటేశ్వరరావు, బాలాప్రసాద్, చారిటబుల్ ట్రస్టు సభ్యులు కె శివనాగేంద్రం, గోపాల్, రాజేశ్ తదితరులు పాల్గొని సేవలందించారు.

పెట్టాలి, %ఖుఎజ్

పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేస్తున్న సుధీర్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమ్మ రాజు సుధీర్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాస్తి పని శేఖర్ ఏర్పాటు చేసిన కేక్ ను సుధీర్ కుమార్తెతో కలిసి కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత కషి చేస్తానని ఆయన చెప్పారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగామనేది ముఖ్యం కాదని, ఎంతమందికి ఆదర్శంగా నిలిచామనేది ముఖ్యమని చెప్పారు. మండల పరిషత్ అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీరాజ్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు వైద్యశాల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మండవ జయదేవ్ పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు వైద్యశాల ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని జాతీయ పతాకం ఎగురవేసి మహాత్మ గాంధీ అంబేద్కర్ చిత్రపటాలవద్ద నివాళు లర్పించారు. వైద్యశాల సూపరింటెండెంట్ మురళీకష్ణ, వైద్యులు, అభివద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరల్డ్ రికార్డు కోసం జెండాతో చిన్నారుల స్కేటింగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా 80 మంది చిన్నారులు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకునేందుకు 95 నిమిషాల పాటు జాతీయ జెండా చేతబట్టి స్కేటింగ్ చేశారు. విజయవాడ భవానీపురం క్రాంబ్వే రోడ్డులో స్కేటింగ్ కోచ్ ఖాదర్ భాష ఆధ్వర్యంలో 95 నిమిషాల పాటు జాతీయ జెండాలు చేత పట్టి స్కేటింగ్ చేశారు. ఎంఎల్ఎ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టిడిపి మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య పాల్గొని చిన్నారులకు మెడల్స్‌ను అందజేసి వారిని అభినందించారు. స్కేటింగ్ కోచ్ ఖాదర్ భాష మాట్లాడుతూ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకునేందుకు ఈ స్కేటింగ్ ను నిర్వహించామన్నారు. వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్నారుల్లో జాతీయతా భావాన్ని పెంపొందించొచ్చని అన్నారు. లండన్‌లో మూడు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు శిక్షణను ఇచ్చామని భారతీయుడిగా గర్విస్తున్నానని కోచ్ ఖాదర్ భాష ఆనందాన్ని వ్యక్తం చేశారు. 95 నిమిషాల పాటు మువ్వ న్నెల జెండా పట్టుకుని చిన్నారులు చేసిన స్కేటింగ్ ఆకట్టుకుంది.

ఘనంగా సిద్ధాంత పండిత సభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొలను కొండలోని శ్రీకంచి కామ కోటి పీఠంలో ఈ నెల 25, 26 తేదీలలో ఉత్తరాయణ ఆరంభ నిరూపణం అనే విషయం పై సిద్ధాన్త పండిత సభ చాలా అద్భుతంగా జరిగిందని లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.. ముందుగా ఆన్ లైన్ లో కాశీ నుండి అమతానంద సరస్వతీ స్వామివారు ప్రారంభ ఉపన్యాసము చేసి సభకు మార్గనిర్దేశం చేశారు అని తెలిపారు .కంచిపీఠం తరుపున ఆస్థాన సిద్ధాన్తి విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతి అధ్యక్షతన మకర సంక్రమణం, ఉత్తరాయణారంభం రెండూ వేరు వేరు అని, డిసెంబర్ 21,22 తేదీలలోనే ఉత్తరాయణం ఆరంభం అవతుందనిఅన్నారు., ఆకాశంలో క్రాంతివత్త చక్ర చలన రీత్యా మకరసంక్రమణం మారుతూ ఉంటుందని, గతంలో రెండూ ఒకేరోజు జరిగేవని, తరువాతకాలంలో మకర సంక్రమణంఉత్తరాయణ ఆరంభం రోజుకాకుండా ముందుకు జరుగుతూ ఉన్నదని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుండి, టీ.టీ.డీ. సిద్ధాన్తి తంగిరాలవారు, పిడపర్తి సుబ్రహ్మణ్య సిద్ధాన్తి, భట్టిప్రోలు తుకారామ శర్మ, సంపత్కుమార అప్పలాచార్య పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ వేల్పుల సునీత దుస్తులు, చెప్పులు పంపిణీ చేశారు. శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి వరబోయిన బ్రహ్మం అధ్యక్షతన జరిగిన కార్యక్లమంలో సిబ్బందికి సర్పంచ్ చేతులమీదగా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం గణతంతూర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక చెవిటికల్లు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుత్తా ఓంకార్, గూడవల్లి గణేష్, చట్టి పద్మ, పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్‌కార్యాలయంలో వేడుకలు

విజయవాడ : మంగళగిరిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్ ఐఎఎస్ నిషాంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎన్ ఫోర్స్ మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీ రాహుల్ దేవ్ శర్మ, ఐపిఎస్, సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎం.దేవకుమార్, అదనపు కమిషనర్ టి.నాగలక్ష్మి, జాయింట్ కమిషనర్ (డిస్టిలరీస్)బి బి.అరుణారావు, జాయింట్ కమిషనర్ (అడ్మిన్) అనసూయాదేవి, జాయింట్ కమిషనర్ (జనరల్ మేనేజర్, ఎపిఎస్ బిసిఎల్). డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ అండ్ మినిస్టీరియల్ స్టాఫ్ పాల్గొన్నారు. పటిష్ఠమైన ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలకు తమ శాఖ నిబద్ధతను రాహుల్ దేవ్ శర్మ నొక్కిచెప్పారు. 31న నవోదయం 2.0 ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇది రాష్ట్రాన్ని అక్రమ మద్యం రహితంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమమన్నారు. భవిష్యత్తు కార్యక్రమాలకు రోడ్ మ్యాప్‌ను కూడా వివరించారు. విశిష్ట సేవలందించిన 140 మంది అధికారులకు ప్రశంసా పురస్కారాలు అందజేశారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

ప్రజాశక్తి - నందిగామ : రిపబ్లిక్ డే సందర్భంగా నందిగామ పట్టణంలో విచ్చలవిడిగా మాంసం విక్రయాలు జరిగాయి. బెల్ట్ షాపుల వద్ద మధ్యాహ్నం అమ్మకాలు బహిరంగంగా నిర్వహించారు. దమ్ బిర్యానీ వంటకాలు, అమ్మకాలు ముమ్మరంగా చేశారు. నందిగామ గాంధీ సెంటర్, మెయిన్ బజార్, రైతు పేట, బారత్ టాకీస్ సెంటర్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా ముందు షాపులు మూసి వేసి వెనుక వైపు మాంసం విక్రయాలు నిర్వహించారు. రిపబ్లిక్ డే ఆదివారం కావడంతో అధికారులకు శెలవు కావడంతో వీరికి కలిసి వచ్చింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి

ప్రజాశక్తి - గంపలగూడెం :

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, రైతు కూలీ, కార్మికుల వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్ది రెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన ట్రాక్టర్ ర్యాలీలో భాగంగా, మండల కేంద్రమైన గంపలగూడెంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ట్రాక్టర్లు మోటార్ సైకిల్‌పై స్థానిక సిపిఎం కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. దేశవ్యాప్తంగా కార్మికులంతా ఐక్యం కావాలని మద్దిరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకొస్తున్న నూతన మార్కెట్ విధానం, వ్యవసాయ సాంకేతిక చట్టం కార్పొరేట్లకు అనుకూలమైనవి. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందన్నారు. ఈ విధానాల మొత్తం రైతులకు, కార్మికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లవరపు కుటుంబరావు, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఉన్నం సాంబయ్య, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్‌కె నాగుల్‌మీరా, సిఐటియు మండల కార్యదర్శి జానపాట వెంకటేశ్వరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు గుంటుపల్లి వీరభద్రం పాల్గొన్నారు.

మైలవరం : రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలనీ రైతు సంఘంమండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్‌లు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రిపబ్లిక్ డే ని పురస్కరించుకొని నూజివీడు రోడ్లో రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు సిహెచ్.సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లంకా వెంక టేశ్వరరావు, సిఐటియు మండల కమిటీ సభ్యులు మారేశ్వర రావు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. **నందిగామ :** రాజ్యాంగంలో మౌలిక సూత్రాలైన లౌకిక, ఫెడరల్ రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రజాసంఘాలు, రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నందిగామ గాంధీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లౌకిక వ్యవస్థ ఫెడరల్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు కె.గోపాల్ మాట్లాడుతూ దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు వికాసం కలిగిస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 43 రకాల చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిపిఐ నాయకులు కట్టా చామంతి, అంజి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, రైతు కూలీ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ అఖిల భారత రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్త ట్రాక్టర్, బైక్ ర్యాలీని తిరువూరు పట్టణంలో రైతులు, కార్మి కులు, ఎద్ద ఎత్తున నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయం నుండి మెయిన్ రోడ్డు మీద గా చీరాల సెంటర్, ఫ్యాక్టరీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్రం తీసుకొస్తున్న నూతన మార్కెట్ విధానం, సాహర చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం కార్పొరేట్లకు అనుకూలమైనవిగా ఉన్నా యని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా నాయకు లు ఎస్. నాగేశ్వరరెడ్డి, తూము కష్ణయ్యలు అన్నారు. నాలుగు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ నడిబొడ్డున రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే ప్రభుత్వం వాటిని రద్దు చేస్తున్నానని చెప్పి కొద్దిరోజులు పోయిన తర్వాత వాటి స్థానంలో కొత్త చట్టాన్ని దొడ్డి దారిన తీసుకొచ్చిందని ఆరోపించారు. పండించిన పంట కు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపో తున్నారని, ఎరువుల సబ్సిడీని ఎత్తివేశారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేంద్రప్రసాద్, సాంబారు వెంకటేశ్వ ర్లు, ఎస్ రామకష్ణారెడ్డి, ఆళ్ల అమ్మిరెడ్డి, పానెం ఆనందరావు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు మీదుగా జగ్గయ్యపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఐద్వా జిల్లా నాయకులు సోమోజు నాగమణి మాట్లాడారు. **విస్సన్నపేట::** దేశ వ్యాప్తంగా పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని ప్రభుత్వం పంటల కొనుగోలు చేయాలని సంస్థలను పటిష్ట పరచాలి అని కోరుతూ విస్సన్నపేట స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నందు రైతు సంఘం కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టి కార్పొరేట్లకు సంవత్సరానికి మూడు లక్షల కోట్ల రూపాయలు రాయతీలిస్తూ రైతులకు ఏ రాయితీలు లేకుండా చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షులు వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల జ్ఞాన రత్నం మహిళా సంఘం మండల కార్యదర్శి కే ధనలక్ష్మి సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా తాపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు గౌరవ అధ్యక్షులు గంజినబోయిన రాము పాల్గొన్నారు.

ఐక్యతను చాటేలా పండుగలు జరుపుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : మన సంస్కృతి - సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంత ఉందో... అదే స్థాయిలో సమాజానికి నష్టం కల్గించే వాటికి వ్యతిరేకంగా నిలవాలని పౌరసంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చిగురుపాటి బాబూరావు అన్నారు. డివైఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, పిఎన్ఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కృష్ణలంక 21వ డివిజన్‌లో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, ఆటలు-పాటలు తదితర కార్యక్రమాల విజేతలకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య గ్రంథాలయం సెంటర్‌లో ఆదివారం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ సంక్రాంతి, రంజాన్, క్రిస్టమస్ , ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 రిపబ్లిక్‌డే పండుగ ఏదైనా కులమతాలకతీతంగా ప్రజలందరం కలిసి, మెలిసి ఎంతో ఇష్టంగా ఐక్యంగా జరుపుకుంటామని అన్నారు. పౌరసంక్షేమ సంఘం జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్, ప్రముఖ న్యాయవాది రమేష్ మాట్లాడుతూ...నేటి కేంద్రంలోని పాలకులు రాజ్యాంగాన్ని, దానిలో పొందుపరిచిన అంశాలను ధ్వంసం చేయాలని చూస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, కార్యదర్శి నాగేశ్వరరావు, శ్రీరామ ఎంటర్‌ప్రైజెస్ అధినేత, బహుమతులకు ఆర్థిక సహాయం అందించిన ఉషారాణి, కోరాడ రమణ, కె శివాజి, దాస్, పి.గాంధీ, ఎం సుబ్బారావు, కుమారస్వామి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి అప్పన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఐద్వా నాయకులుపాల్గొన్నారు. విజేతలకు బాబూరావు, కాశీనాద్, ఉషారాణి బహుమతులందజేశారు. పిఎన్ఎం ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉత్సాహ భరితంగా మేధ - 2025

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : వడ్లమూడి బ్రదర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లపూడి లోని ఎస్వీఎన్నార్సీ హై స్కూల్లో 'మేధ - 2025' పేరిట హై స్కూలు పిల్లలకు రాష్ట్ర స్థాయి క్విజ్, వ్యాసరచన మరియు కథల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో మంగళగిరి అరవింద మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, విజయవాడ వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ, నందిగామ శ్రీవిద్య హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ మామిడి వెంకట మోహన్ రావు 52 వ వర్ధంతి ని పురస్కరించుకొని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం లలో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్స్ మామిడి శీతారామారావు, డాక్టర్ రత్న మోహన్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కంకిపాడు మండలంలో పాల్గొన్న ఎంఎల్‌ఏ బోడే ప్రసాదు

కృష్ణాజిల్లా వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమలో కలెక్టర్ డికె బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు, జెసి గీతాంజలి శర్మ తదితర అధికారులు పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. అలాగే పలువురు అధికారులకు ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : కలెక్టరేట్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం జాతి పిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిన్నారులకు చాక్లెట్లు, స్వీట్స్ పంచారు. తొలుత కలెక్టరేట్ ఆవరణలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో , వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : దేశ ప్రజలకు రాజ్యాంగమే మహాగ్రంథం అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం కృష్ణా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తొలుత ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీక రించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆచార్యలు, సహా ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

నోబుల్ కళాశాలలో మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డా. ఎస్ జె ఎర్నెస్ట్ అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిదిగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మేడికల్ సూపరింటెండెంట్ డా.డి అశాలత, లోక్ అదాలత్ మెంబర్ మేము కోటేశ్వర రావు విశిష్ట అతిథి విచ్చేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో : మచిలీపట్నం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొల్లు కష్ణ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితం భారత స్వాతంత్రం అని అన్నారు. మచిలీపట్నం అసెంబ్లీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్, రజియా సుల్తానా, పేరిశెట్టి నాగరాజు, కొడమంచలి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి మూడు బొమ్మల సెంటర్ వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీహరి జాతీయ పతాకం ఎగురవేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోపిచంద్, జి శ్రీకష్ణకుమార్, ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీ హెలా షారోన్ జాతీయ పతాకం ఎగురవేశారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సురేశ్ బాబు జాతీయ పతాకం ఎగువేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల తేజ ఆధ్వర్యంలో శిరీష రిహేబిలిటేషన్ సెంటర్వద్ద, ఉయ్యూరు వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సీపీ ఎం కార్యాలయం వద్ద, ఏజీఅండ్‌ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ కార్యదర్శి పూర్ణ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో గణ తంత్రదినోత్సవం ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి. (మొవ్వ) :** మొవ్వ మండల పరిధిలోని జూనియర్ సివిల్ జడ్జి న్యాయ స్థానంతో సహా జాతీయ పతాక రుప కర్త పింగళి వెంకయ్య జన్మ స్థలం అయిన బట్లపెనుమర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మొవ్వ తహసీల్దార్ కే మస్తాన్ రావు, అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అధికారిణి జె. విమలాదేవి తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి- పమిడిముక్కల :** 40 అడుగుల ఎత్తున జాతీయ జెండా విగ్రహాన్ని అనినాకిపాలెం గ్రామ సర్పంచ్ జనాబ్ సుల్తానా బేగం మీర్జా తన తాతగారైన మీర్జా నజీముల్ హసన్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నార.ు ఆదివారం పమిడిముక్కల మండలంలోని అనినాకి పాలెంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మొక్కలు నాటారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబ్బాస్ ఆలీ, జక్కా శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి స్వామి, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పమిడిముక్కల మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఎండిఒ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎండిఒ వెంకటేశ్వరరావు, ఎంపిపి కాసాని వేదసుప్రజ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక డియస్‌పి కార్యాలయంలో డియస్‌పి ధీరజ్ వినీల్ జెండానుఆవిష్కరించారు. సిఐలు, ఎస్‌ఐ, ఏఎస్‌ఐలు సిబ్బంద పాల్గొన్నారు. అలాగే ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అలాగే స్థానిక గౌరీశంకరపురంలోని డా॥బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘ జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించి రిపబ్లిక్ డే సందేశాన్ని అందించారు. స్టేడియం ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శిలు యలవర్తి శ్రీనివాసరావు, కిలారపు రంగప్రసాద్‌లు తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే స్థానిక బైపాస్‌రోడ్డులోని విద్యావికాస్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ముప్పాళ్ళ సుబ్బారావు, కొమ్మినేని సాంబశివరావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే విశ్వభారతి స్కూల్ జరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గాంధీక్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పాల్గొన్నారు. అదే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. జిల్లా రెడ్రా సోసైటీ వైస్ చైర్మన్ వంకర శేషగిరిరావు, అవనిగడ్డ సొసైటీ బ్రాంచ్ వైస్ చైర్మన్ గరికపాటి హరిప్రసాద్, సభ్యులు టీవీ గిరి కొనకళ్ళ రామ్మోహన్రావు, మానేపల్లి సునీల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మండలంలోని కేసరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి మౌనిక , మాజీ యం యల్,ఏ ముల్పూరి బాలకష్ణ, ఏ యం సి మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** గణతంత్ర దినోత్సవ వేడుకలు చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ డి.వనజాక్షి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీటీ శ్రీలత, ఆర్‌ఐ ఘంటసాల కష్ణమోహన్, కార్యాలయ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.అలాగే చల్లపల్లి లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం క్లబ్ అధ్యక్షుడు రాయపాటి రాధాకష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో టి విజయ సారథి, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ బి లోకరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ, ఎంఈఓలు జగన్మోహన్రావు, గోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. డాక్టర్ టి బి.ఆర్ అంబేద్కర్, మహాత్మగాంధీజీ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత

అవార్డు అందుకుంటున్న అవనిగడ్డ బిసి వసతిగృహం అధికారిణి నాగమణి

ప్రజాశక్తి-అవనిగడ్డ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవనిగడ్డకు చెందిన పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఆదివారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సమక్షంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవనిగడ్డ బీసీ బాలికల వసతి గృహం అధికారిని టీ నాగమణి ఉత్తమ అధికారినిగా ప్రశంస పత్రం అందుకున్నారు. పులిగడ్డ ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఈలు పొన్నూరు రవితేజ, గోవారి విజయ్ కుమార్ కూడా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

గన్నవరం తహసీల్దార్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండల తహసీల్దార్ కట్టా వెంకట శివయ్యకు మచిలీపట్నంలో జరిగిన జిల్లా స్థాయి వేడుకలలో మెరిటోరియస్ అవార్డు పొందారు. ఈ అవార్డును కలెక్టర్ డి.కె. బాలాజీ ప్రదానం చేశారు.

ఉత్తమ గ్రామ సర్పంచిగా ఇందిరాకు అవార్డు అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కార్యక్రమం లో కష్ణా జిల్లా కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామ సర్పంచ్ పందిపాటి ఇందిరా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. అలాగే కంకిపాడు ప్రాజెక్టు కమిటీ పరిధిలోగల కంకిపాడు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి వర్కర్‌గా పనిచేస్తున్న వై నళినీకుమారికి అవార్డును కలెక్టర్ అందించారు.

రక్తదాతకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లికి చెందిన ప్రముఖ రక్తదాత కస్తూరి విజయ్ కుమార్ ఆదివారంమచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావుల నుండి ప్రశంసపత్రం అందుకున్నారు.

కవుతరం విఆర్‌ఒకు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం వీఆర్వో గా పనిచేస్తున్న వి.ఎన్ మల్లికార్జున రావు కు ఉత్తమ అవార్డు కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండల తాసిల్దార్ లోకరాజు, ఆర్‌ఐ, శివకుమార్ అభినందనలు తెలిపారు.

సీనియర్ అసిస్టెంట్‌కు అవార్డు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బత్తుల శివశంకర్ ఉత్తమ ప్రతిభ అవార్డును జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఎస్పీ గంగాధరరావు నుంచి అందుకున్నారు.

ఉంగుటూరు ఎండిఒకు అవార్డు

ప్రజాశక్తి-ఉంగుటూరు : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మచిలీపట్నం లో జిల్లా కలెక్టర్ బాలాజీ చేతులు మీదుగా ఎంపిడిఒ సత్యకుమార్ అవార్డ్ అందుకున్నారు. సత్యకుమార్ ఉద్యోగ జీవితంలో ఇది 12వ అవార్డ్ కావడం విశేషం.

వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌కు అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ మహంకాళరావు కు ఉత్తమ అవార్డు పొందారు. రిపబ్లిక్ డే సందర్భంగా మహంకాళి రావు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ వార్డును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతులమీదుగా మచిలీపట్నంలో ఆదివారం అందుకున్నారు.

బుక్ కీపర్స్‌కు పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : డ్వాక్రా సంఘాల బుక్ కీపర్స్(వివో ఏ)లకు 7 నెలల నుండి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని వైసీపీ యువనేత బడే గౌతం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించే దిశగా ఈ కూటమి ప్రభుత్వం ముందుకు నడుస్తుందని ప్రచార ఆర్భాటంతో గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు డ్వాక్రా సంఘాల్లో బుక్ కీపర్లుగా నెలకు రూ ఎనిమిది వేల రూపాయల చొప్పున ఇచ్చే జీతాన్ని ఏడు నెలల నుండి చెల్లించకపోవడంతో ఆ విధులు నిర్వహించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో 250 మందికి పైగా ఉన్న బుక్ కీపర్స్ ఇబ్బందులు పడుతూ వారి బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని స్థితిలో ఉన్నారన్నారు. వారికి జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల దిశగా యువత పయనించాలి : విక్కుర్తి

మాట్లాడుతున్న విక్కుర్తి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్వాతంత్ర సమర యోధులు అమరుల ఆశయాల దిశగా నేటి యువత పయనిం చాలని ప్రముఖ పారిశ్రామి కవేత్త విక్కుర్తి శ్రీనివాస్ సూచించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరి ంచుకొని ఒకటో వార్డులో గల శ్రీనివాసరావు కార్యాలయం వద్ద ప్రత్యేకంగా అలంకరించిన జాతీయ జెండా దిమ్మ వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ గాంధీ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విక్కుర్తి వీర రాఘవయ్య, ఫౌండేషన్ సభ్యులు విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి ఆజిబాబు, కంచర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు

అంతర్జాతీయ సదస్సులో విజయంపట్ల హర్షణీయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థిని ఈనెల 24న కెవిఎస్ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ విజయవాడలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని విజయం సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మణరావు తెలిపారు. ఈ సదస్సులో అధ్యాపకురాలు ఏం హారిక అసిస్టెంట్ ప్రొఫెసర్ అధిక రక్త పీడనానికి వినియోగించే ఇర్బిసర్టాన్ టాబ్లెట్స్ ను రూపొందించే విధానాలపై ఈ పోస్టర్ను ప్రదర్శించి మూడవ స్థానాన్ని సాధించారు. అలాగే బీఫార్మసీ నాలుగో సంవత్సరం చదువుతున్న ఎం జోషిత గొంగళి పురుగు కణాలను ఉపయోగించి వాక్సిన్ రూపొందిం చడంపై ఈ పోస్టర్ను ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచింది. విజయం సాధించిన వారికి మెమెం టో, ప్రశంసాపత్రం బహుకరించి ప్రోత్సహించారు.

పద్మశ్రీ రావడంపట్ల హర్షణీయం

ప్రజాశక్తి-చల్లపల్లి : సమాజంలో అత్యంత దనీయస్థితిలో జీవిస్తున్న అభాగ్యుల సమస్యలపై అహర్నిశలు పోరాటం చేస్తూ మానవతా ఉద్యమాలకు ఆద్యుడుగా మందకృష్ణ దేశంలో గుర్తిపు పొందారని ఎస్సీ, ఎస్టీఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. సామాజిక ఉద్యమ నేత మందా కృష్ణమాదికకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక అయిన సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నేతలు మట్ట రాజు, నందేటి, శ్రీనివాస్, మేడేపల్లి సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, కొక్కిలిగడ్డ రమేష్ బాబు, అనిల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మందకష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం ఆయన చేసిన సేవలకు నిదర్శనమని పాతూరి చంద్రపాల్ అన్నారు. ఆదివారం మండలం లోని వీరంకిలాకులలో ర్యాలీ నిర్వహించారు. పమిడి ముక్కల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, తోడేడు ముత్తయ్య, ముళ్ళపూడి నాగార్జున, కొక్కిలిగడ్డ ఆనంద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి అన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు... ప్రశంసాపత్రాలు

తమతమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవలందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టర్, ఆర్‌డిఒల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు పలువురికి అందజేశారు.

ప్రజాశక్తి - విజయవాడ : అత్యున్నత ప్రజాస్వామ్యం, గణతంత్ర దినోత్సవం స్ఫూర్తితో.. స్వర్ణాంధ్ర ఏ 2047 ఆశయాలకు అనుగుణంగా అన్ని రంగాల్లో జిల్లా ప్రగతికి ఐక్యతతో టీమ్ ఎన్‌టీఆర్‌గా సమష్టిగా కృషిచేద్దామంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, రూరల్ జోన్ డీసీపీ కేఎం మహేశ్వరరాజు తదితరులతో కలిసి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పది సూత్రాల వృద్ధి సోపానాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన విజన్ డాక్యుమెంట్‌లోని లక్ష్యాల సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన, సంకల్పం చెప్పుకోవాల్సిన అవసరముందన్నారు. అన్ని రంగాల్లోనూ జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, వ్యక్తిగతంగా, బృందంగా సామాజిక సేవలో భాగస్వాములవుతున్న విశిష్ట వ్యక్తులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. **విజయవాడ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నుంచి సమాచార, పౌర సంబంధాల శాఖకు చెందిన ఆడియో విజువల్ సూపర్వైజర్ వేమూరి వరప్రసాద్, టైపిస్ట్ కె.భవాని, రికార్డ్ అసిస్టెంట్ జి. శ్రీనివాసరావు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. . ఎపి సిఆర్‌డిఏ ఆఫీసులో అన్ని విభాగాల్లోనూ ప్రతిభ కనబర్చిన పలువురు ఉద్యోగులకు అడిషనల్ కమిషనర్ సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ట్రోఫీలు అందించారు. **గంపలగూడెం :** విలేజ్ రెవెన్యూ అధికారి జటావత్ రవికుమార్ కలెక్టర్ లక్ష్మీ శ చేతులమీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో మాధురి పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** తహాశీల్దార్ జె.సుశీలాదేవి రెడ్డిగూడెం, మండల సర్వేయర్, మురళీ ధర కలెక్టర్ లక్ష్మి శ చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. తిరువూరు డివిజన్‌లో రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, కంప్యూటర్ ఆపరేటర్ బి.చినబాబు అందుకున్నారని తహాశీల్దార్ తెలిపారు. **మైలవరం :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ రూరల్, మైలవరం విద్యుత్తు సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు అవార్డులు అందజేసినట్లు గణపవరం లైన్‌మెన్ అనిల్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ ఏఈ రమేష్ బాబు, జేఈ నటరాజ రెడ్డి మైలవరం, బెస్ట్ లైన్‌మెన్‌గా జయ అనిల్ కుమార్ గణపవరం, బెస్ట్ ఏ ఎల్ ఎం సుందర్ సింగ్, బెస్ట్ లైన్‌మెన్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ లైన్‌మెన్‌గా గోపి, తదితరులు ఆదివారం ఇబ్రహీంపట్నం కార్యాలయంలో మైలవరం ఏడిఏ సుధాకర్ చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నారు. **చందర్లపాడు:** కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రాన్ని నందిగామ ఉప ఖజాన కార్యాలయ జూనియర్ అకౌంటెంట్ కె.నవీన్ అందుకున్నారు. ముప్పాళ్ళ గ్రామ కార్యదర్శి మాదా సాయిరాం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. **జగ్గయ్యపేట:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పోలీస్ శాఖలు ఉత్తమ సేవలు అందించినందుకు గానూ జగ్గయ్యపేట ఎస్సై2 బి.ఇ.వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ జగ్గయ్యపేట కార్యాలయంలో సూపర్వైజర్‌గా పని చేస్తున్న జి.రవీంద్రబాబు ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్నారు. **వీరులపాడు** వీరులపాడు తహాశీల్దారు షేక్ హుస్సేన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంధ్య అవార్డు అందుకున్నారు. **ఎ.కొండూరు :** రామచంద్రాపురం గ్రామ విఆర్‌ఒ వింజమూరు లక్ష్మయ్య అవార్డు అందుకున్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి డి.శైలజ అవార్డును అందుకున్నారు. **విస్సన్నపేట :** రిపబ్లిక్ డే సందర్భంగా డివిజన్ స్థాయిలో ఉత్తమ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా అడ్మిన్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కొర్లమండ గ్రామం విఆర్‌ఒ పాండు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. డివిజన్ స్థాయిలో ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులం ఉత్తమ ప్రిన్సిపల్ గా నరసాపురం అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపల్ ఎండిబి శ్యామల, ఉత్తమ కానిస్టేబుల్‌గా విస్సన్నపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శివన్నారాయణ కలెక్టర్ లక్ష్మీశా చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. **నందిగామ :** జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ చేతుల మీదుగా ఉత్తమ కమిషనర్‌గా నందిగామ పురపాలక సంఘం కమీషనర్ ఇవి రమణ బాబు ప్రశంసా పత్రాన్ని ఆర్‌డిఒ కె.బాలకృష్ణ అందుకున్నారు. నందిగామ తహాశీల్దారు సురేష్ ప్రశంసాపత్రం అందుకున్నారు. **ఇబ్రహీంపట్నం :** ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ రూరల్ డివిజన్, ఇబ్రహీంపట్నం సబ్ డివిజన్‌లో ఉన్న కొండపల్లి సెక్షన్ ఆఫీస్‌కు కంపెనీ లెవల్లో ఉత్తమ సెక్షన్ అవార్డు వచ్చినది, ఈ అవార్డును ఏపీ సి పి డి సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ చేతులమీదుగా అసిస్టెంట్ ఇంజనీర్ కె. సుబ్బారావు అందుకున్నారు. డివిజన్ పరిధిలో ఫోర్ మెన్. వి రామకష్ణ, లైన్ ఇన్ స్పెక్టర్ డి రవిబాబు, లైన్ మెన్ లు డి రాజారావు పి. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు ఎన్. ఉపేంద్ర లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్.వసంతరావు చేతుల మీదగా అవార్డులు తీసుకున్నారు.

కలెక్టర్ లక్ష్మీశ, ఆర్‌డిఒలు బాలకృష్ణ, మాధురిల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుంటున్నపలువురు అధికారుల దృశ్యమాలిక

ఉత్కంఠగా సెపక్ తక్రా పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్,ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ సంయుక్తంగా విజయవాడలోని పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)నందు ఈనెల 24నుండి ప్రారంభం అయిన అండర్ 14 బాల,బాలికల సెపక్ తక్రా పోటీలు తుది అంకానికి చేరుకున్నాయి. బాలికల క్వార్టర్ ఫైనల్ లో మణిపూర్ కి గుజరాత్ కి జరిగినపోటీలో మణిపూర్ 15-13,9-15,15-6 పాయింట్స్ తో,తమిళనాడు బీహార్ తో జరిగిన పోటీలో బీహార్ 5-15,2-15పాయింట్స్ తో,ఆంధ్రప్రదేశ్ తెలంగాణా మధ్య జరిగిన పోటీలో ఆంధ్రప్రదేశ్ 15-1,15-2 పాయింట్స్‌తో, ఉత్తరప్రదేశ్, ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 11-15,9-15 పాయింట్స్ తో గెలుపొంది సెమీఫైనల్‌కి ప్రవేశించాయి. బాలురు క్వార్టర్ ఫైనల్ లో ఢిల్లీ ఆంధ్రప్రదేశ్ మధ్య జరిగిన పోటీలో ఢిల్లీ 15-12,15-11 పాయింట్స్‌తో, బీహార్ పంజాబ్ మధ్య జరిగిన పోటీలో పంజాబ్ 15-9,15-7పాయింట్స్‌తో, మణిపూర్ ఉత్తరప్రదేశ్ మధ్య జరిగిన పోటీలో మణిపూర్ 10-15,7-15 పాయింట్స్‌తో, గుజరాత్ తమిళనాడు మధ్య జరిగిన పోటీలో గుజరాత్ 15-4,15-3పాయింట్స్ తేడాతో గెలుపొంది సెమీఫైనల్ కి చేరాయి. రేపు ఉదయ 9 గంటల నుండి ఫైనల్ పోటీలతో పాటు మూడు, నాలుగు స్థానాలకు మ్యాచ్‌లు జరుగుతాయని టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి సింహాద్రి రమేష్ తెలిపారు. కృష్ణాజిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవికాంత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌదాలో చిన్నారుల కూచిపూడి నృత్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విద్యుత్ సౌదా లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్ర మాలలో కూచిపూడి నత్యాన్ని చిన్నారులు అద్భు తంగా ప్రదర్శించారు. వాగ్దేవి కూచిపూడి నత్యాలయం నాట్యగురువులు సప్పా శివకుమార్ శిష్య బృందం తమ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మువ్వన్నెల జెండా కు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సౌదా ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారికి ప్రశంసా పత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.